నవభూమి
జిల్లా అనుబంధం
23 డిసెంబర్,2024 సోమవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

### రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా డ్రిప్ తీసుకొచ్చింది

# చంద్రబాబే

- గత ఐదేళ్లలో డ్రిప్ సబ్సిడీ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు
- చంద్రన్న మళ్లీ వచ్చాడు.. రైతుల పొలాలకు డ్రిప్ వచ్చింది
- రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- కరవు ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే చంద్రబాబు ధ్యేయం

**అనంతపురం డిసెంబర్ 22 నవభూమి** రాష్ట్రానికి డ్రిప్, స్ప్రింక్లర్లను మొట్టమొదట తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గానికి మళ్లీ పెద్ద ఎత్తున డ్రిప్పు, స్ప్రింక్లర్లను మంజూరు చేశారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో వీటిని రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. చెన్నేకొత్తపల్లి వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీఎంఐపీ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన రైతులకు ఇక్కడ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత మళ్లీ రైతు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. అందుకే రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని.. ఉన్న సాగునీటి వనరులతో పంటలు సాగు చేస్తున్న రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఆ రోజుల్లోనే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అనంతపురం జిల్లా రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూశారన్నారు. సింగపూర్ కి వెళ్లినప్పుడు అక్కడ టెక్నాలజీ చూసి తొలిసారి తెలుగు రాష్ట్రాలకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చారన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు స్ప్రింక్లర్లు రైతులకు సరిగా ఇవ్వక.. వందల కోట్ల రూపాయల పంటలు నష్టపోయారన్నారు. మళ్లీ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇస్తున్నామన్నారు. 5ఎకరాల వరకు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలంలో 420 మందికి, కనగానపల్లి మండలంలో 318 మందికి, రామగిరి మండలంలో 127 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. ఇవాళ ఒక్కరోజే 60 మంది రైతుల సంబందించి 73.8 హెక్టర్లకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నట్టు వివరించారు. మొత్తం దీని విలువ 58లక్షల 63వేలు కాగా.. ప్రభుత్వవారు మంజూరు చేస్తున్న రాయితీ 48లక్షల 48వేలు ఉంటుందని.. రైతులు చెల్లించాల్సిన మొత్తం 13లక్షల 88వేలు మాత్రమేనన్నారు. త్వరలో 10ఎకరాల రైతులకు కూడా 90శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పించేలా చూడాలని ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయశాఖా మంత్రి గారిని కోరినట్టు చెప్పారు. ఈ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పార్టీలకతీతంగా అందిస్తున్నామని.. రైతుల్లో పార్టీలు చూడమన్నారు. కానీ ఎవరైనా అనర్హులు తీసుకుంటే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత డ్రిప్పు, స్ప్రింక్లర్ల పంపిణీతో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామని.. ఇప్పుడు అసలైన పండుగ కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను ఒక విధంగా చూస్తే.. అనంతపురం జిల్లాను మాత్రం ప్రత్యేకంగా చూశారన్నారు. అందుకే గత టీడీపీ ప్రభుత్వంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90శాతం సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందక రైతులు కర్ణాటక ప్రాంతం నుంచి తెచ్చుకున్నారని.. మరికొంత మంది సెకండ్ హ్యాండ్ వాటిని తక్కువ రేట్లకు కొని తెచ్చుకున్న పరిస్థితులు చూశామన్నారు. కానీ ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు పెద్ద ఎత్తున మంజూరు చేస్తున్నారన్నారు. దీనిని బట్టే రైతులకు మంచి చేసే ప్రభుత్వం ఏది.. రైతులకు మంచి చేసే నాయకుడు ఎవరో అర్థమవుతోందన్నారు. రైతులంతా ఉన్న నీటిని, ప్రభుత్వ సహకారాన్ని తీసుకుని.. వ్యవసాయం అంటే భారం కాదు.. అది సిరులు కురిపించే వృత్తి అన్నది మరోసారి నిరూపించాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు..






### వ్యవసాయానికి, గ్రామాలకు మెరుగైన విద్యుత్

# సౌకర్యం ఉండాలి

- అవాంతరాలతో ప్రజలు, రైతులు ఎక్కడా ఇబ్బంది పడకూడదు
- ఆర్డీఎస్ స్కీంపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష
- నసనకోట పంచాయతీలో జరుగుతున్న పనుల పరిశీలన

**అనంతపురం డిసెంబర్ 22 నవభూమి** వ్యవసాయానికి, గ్రామాలకు సరఫరా అవుతున్న విద్యుత్ లో ఎక్కడా అవాంతరాలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. నసనకోట పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డీఎస్ స్కీం పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఈఈ శివరాములు, కన్స్ట్రక్షన్స్ ఈఈ శ్రీధర్, కన్స్ట్రక్షన్స్ ఏఈ నజురుద్దీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్డీఎస్ స్కీం పై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎక్కడైతే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయో.. ఆ స్థానంలో 25 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి, కేబుల్స్ మార్చివేసి కండక్టర్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లో పనులు చేపట్టినట్లు వివరించారు. ముందుగా నసనకోట పంచాయతీలో జరుగుతున్న పనుల గురించి ఎమ్మెల్యే సునీత సమీక్షించారు. పంచాయతీలో జరుగుతున్న పనులను స్వయంగా ఆమె పరిశీలించారు. ఈ విధానం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా ఉంటుందని.. ఎలాంటి అంతరాయాలు ఉండవని విద్యుత్ శాఖ అధికారులు వివరించారు. నసనకోట పంచాయతీ తరహాలోనే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. గ్రామాల్లో అలాగే వ్యవసాయానికి అందుతున్న విద్యుత్తులో తరచూ అంతరాయం ఏర్పడి ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. ఇక నుంచి అలాంటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.





## రైతులకు సాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం

### దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని సహకారంతో ఆఖరి చివరి రైతు వరకు సాగును అందించేలా చర్యలు

### గోదావరి కాలువ సాగునీటి వినియోగదారులు సంఘం (డిసి) చైర్మన్ వెలమాటి రాంబాబు వెల్లడి



**దెందులూరు డిసెంబర్ 22 నవభూమి** దెందులూరు మండలంలోని ప్రతి రైతుతోపాటు ఆఖరి రైతు వరకు తమ వ్యవసాయ అవసరాలకు సాగునీటి సమస్యలు లేకుండా దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో సరైన సమయంలో రైతులకు ఉపయోగపడే విధంగా సాగునీరు అందించే విధంగా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని కొవ్వలి గ్రామం మాజీ సర్పంచ్. మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మరియు గోదావరి కాల్వ సాగునీటి వినియోగదారుల సంఘం డిసి చైర్మన్ వెలమాటి రామ చంద్రరావు (రాంబాబు) అన్నారు. ఆదివారం 16వ నెంబర్ జాతీయ రహదారి దెందులూరు శివారు సత్యనారాయణపురం సమీపంలోని అండర్ పాస్ కాల్వ సమీపంలో గుండుగోలను గోదావరి ఇరిగేషన్ ఏఈ సుబ్రహ్మణ్యం (సుబ్బు). సత్యనారాయణపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు తో కలిసి వెలమాటి రాంబాబు సాగునీటి కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణపురం దెందులూరు ఉండ్రాజవరం పోతునూరు బాహుబలి కేతవరం దోసపాడు మల్కాపురం పరిధిలో రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా సరైన సమయంలో అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. వారితోపాటు కాల్వ క్లస్కర్ మూర్తి. దోసపాడు మాజీ సర్పంచ్ బొంతు అభిఖ్నిగో ఉన్నారు

## అనంతను కలిసిన అనుబంధ సంఘాల అధ్యక్షులు



**అనంతపురం డిసెంబర్ 22 నవభూమి** అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నూతన అధ్యక్షులు గా నియమితులైన వారు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అందరిని సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతం కు కృషి చేయాలని, రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కలిసిన వారిలో యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, మైనార్టీ విభాగం అధ్యక్షులు సైపుల్లా బేగ్, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా, బూత్ కమిటీ విభాగం అధ్యక్షులు అమర్ నాథ్ రెడ్డి, ఇంటెలెక్చువల్ విభాగం అధ్యక్షులు రమేష్ బాబు, విద్యార్థి విభాగం అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, సోషల్ మీడియా అధ్యక్షులు నరేంద్రనాథ్ రెడ్డిలు ఉన్నారు.

### 98 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించిన అనంతపురం

# ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

- అంబికా ఫౌండేషన్, అమర రాజా కంపెనీ ఆధ్వర్యంలో
- జాబ్ మేళా నిర్వహించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు ఎం పి




**అనంతపురం డిసెంబర్ 22 నవభూమి** అనంతపురం నగరం లోని ఎంపీ కార్యాలయంలో అంబికా ఫౌండేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఅమర రాజా కంపెనీ వారు జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ మేళాలో సుమారు 145 మంది పాల్గొనగా అందులో 98 మందికి ఉద్యోగ అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అమర రాజా కంపెనీ దేశంలో ప్రముఖ సంస్థల్లో ఒకటని, ఇలాంటి సంస్థల్లో ఉద్యోగం పొందడం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. ఈ మేళాలో పాల్గొన్న నిరుద్యోగులు తమ జీవితాలను మార్చుకోవాలని, కంపెనీలో కష్టపడి పనిచేస్తే మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. నిరుద్యోగులను ఉద్యోగులుగా మారుస్తూ సహకరించడం తన ప్రాధాన్యత అని ఎంపీ వెల్లడించారు. అమర రాజా కంపెనీ ప్రతినిధి కళ్యాణ మాట్లాడుతూ, ప్రొజెక్టర్ ద్వారా కంపెనీ చరిత్రను, అందులోని వివిధ విభాగాలను వివరించారు. కంపెనీ ప్రయోజనాలు, నిబంధనలు, నియమాలను కూడా తెలియజేశారు. అమర రాజా కంపెనీ ఇంటర్వ్యూలో ఎంపికైన వారు చిత్తూరు మరియు తిరుపతి లోని అమర రాజా సంస్థ లో ఉద్యోగ అవకాశాలు పొందుతారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారికి రెండు సంవత్సరాలు శిక్షణ ఉంటుంది. ఐ టి ఐవిద్యార్హత ఉన్న వారికి ఒక సంవత్సరం శిక్షణ అందజేయబడుతుంది. – శిక్షణ కాలంలో ?12,500 నుంచి ?13,600ం అలవెన్సులు చెల్లిస్తారు. శిక్షణ పూర్తైన తర్వాత రెగ్యులర్ ఉద్యోగులుగా మారి, ?22,000 వేతనం పొందుతారు. కంపెనీ పిఎఫ్, ఈఎస్ఐ, ట్రాన్స్‌పోర్ట్, హాస్టల్ వసతి, యూనిఫాం, తక్కువ ధరకు భోజన సౌకర్యం వంటి ప్రయోజనాలు అందజేస్తుంది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి, నిరుద్యోగులకు నూతన అవకాశాలను అందించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి అమరరాజా కంపెనీ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

### సిపిఐ పార్టీ శత వసంత ఉత్సవాలను

# జయప్రదం చేయాలి

### సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్

**బాపట్ల – నవభూమి :** సిపిఐ పార్టీ శత వసంత ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం బాపట్ల పట్టణంలోని శృంగరపురం సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ శతాబ్ద కాలంగా పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు,కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిందని శ్రీధర్ అన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు జైలుకెళ్లి జైలు జీవితం గడిపారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఆ పోరాటాలతోనే స్వాతంత్రం సాధించిందన్నారు. ఇప్పుడు అధికారం చలాయిస్తున్న మతోన్మాద బిజెపి ఆనాడు ఏ ఉద్యమాలు చేయకుండా స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా ఇప్పుడు అధికారం అనుభవిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చుల పెడుతూ దేవుడి పేరుతో పబ్బం గడుపుకుంటూ కులాల పేరుతో గొడవలు పెడుతూ చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను వెనకేసుకొస్తున్న ప్రధాని మోడీ వారి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అంబేద్కర్‌ను అవమాన పరుస్తున్నారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మీద పార్లమెంట్ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి అమిత్ షాకి గుర్తులేదా అని శ్రీధర్ ప్రశ్నించారు. ఆనాటి నుండి నేటి వరకు ఎర్రజెండా అప్పుడు ఇప్పుడు ఎప్పటికీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో నిత్యం ప్రజా పోరాటంలో ఉండి,ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. ఈనెల 26వ తారీఖున సిపిఐ పార్టీ శతాబ్ది వసంత ఉత్సవాలను జయప్రదం చేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 26న శతాబ్ది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వాడ వాడలా ఎర్రజెండా అరుణ ప్రతాకాన్ని ఆవిష్కరించి శత వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా ఎప్పుడు అండగానే ఉంటుందన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి కార్మికులు రైతులు హక్కులను సాధించుకున్న ఎర్రజెండా ఎప్పుడు పేదల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కార్మికులు రైతులు పక్షాన నిలబడి వారి హక్కులను సాధించడంలో వారి కోసం నిరంతరం పోరాడుతూ ఉండే పార్టీయే ఎర్రజెండా పార్టీ అనికొనియాడారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా ముందు గుర్తుండే పార్టీ ఎర్రజెండా పార్టీ అని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని పట్టణాలు గ్రామాలలో శాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ శతాబ్ది ఉత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. ముందుగా అమరులైన సిపిఐ పార్టీ నాయకులకు నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యటగిరి శ్రీనివాసులు,ముత్తి రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ఘనంగా ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం సెమీ క్రిస్మస్ వేడుకలు

## కండ్రిగ గూడెంలో పాస్టర్ ఆడాం సురేష్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు







**దెందులూరు డిసెంబర్ 22 నవభూమి** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఏసుక్రీస్తు నందు భయభక్తులు కలిగి చెడు వ్యసనాలకు దూరంగా నీతి నిజాయితీలతో నలుగురికి సేవ చేస్తూ మంచి మనసుతో జీవన కొనసాగించాలని ప్రముఖ దైవజనులు పాస్టర్ ఆడాం సురేష్ అన్నారు. ఆదివారం ఏలూరులోని కండ్రిగ గూడెం సమీపంలోని ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం లో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా వచ్చిన పాస్టర్ ఏ విజయ్ కుమార్ పాస్టర్ ఎస్ దాసులు సెమీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరుకు చెందిన భావన నిర్మాణ కార్మికుల సంఘం టౌన్ అధ్యక్షులు. మరియు ఏసు క్రీస్తు ప్రార్ధన మందిర నిర్మాణానికి ఒక స్లాబుకు సిమెంట్ సహకారం అందించిన దాత కాకర్ల శ్రీను కొరకు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా సంగతులు క్రైస్తవులను ఉద్దేశించి ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం సామూహిక ప్రేమ విందు నిర్వహించారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం అందించిన సునీల్ రెడ్డి

**పెద్దపంజాణి, డిసెంబర్ 22(నవభూమి న్యూస్)** పెద్దపంజాణి మండలంలోని మద్దల కుంట గ్రామానికి చెందిన చిన్న(పురుషోత్తం) ఇటీవల బైక్ యాక్సిడెంట్ చెంది తీవ్ర గాయాలతో బెంగుళూరులోని వైదేహి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువ నాయకుడు సునీల్ రెడ్డి ఆదివారం వైదేహి హాస్పిటల్కు వెళ్లి చిన్నాను పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలు నగదును అందించారు. అలాగే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మనోధైర్యంగా ఉండాలని ఇంకా ఏవైనా అవసరం ఉంటే తాను ముందు ఉంటానని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపాడు.



## ఎక్కువ మైలేజ్.. తక్కువ ధర

# పివిఎం ఈ- టచ్ ఎలక్ట్రానిక్ బైక్స్

- ఈ బైక్స్ ని వాడండి.. డబ్బులు ఆదా చేసుకోండి
- పొల్యూషన్‌ని అరికట్టండి.. ఈ - బైక్స్ వాడండి
- అన్నికంపెనీల ఈ -బైక్స్ "పివిఎం ఈ- టచ్"లో
- అధినేతలు మహేష్ రెడ్డి,పెంచల రెడ్డి,వెంకటేష్
- పివిఎం ఈ- టచ్ బైక్ షోరూం ప్రారంభం









**నెల్లూరు,డిసెంబర్ 22,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని విజయ మహల్ గేట్ దగ్గర శ్రీనివాస అగ్రహారం వీధిలో ఎన్ కె ఈ బైక్స్ అథారిటీ డీలర్ ఆధ్వర్యంలో పివిఎం ఈ టెక్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూం ప్రారంభానికి పివిఎం ఈ- టచ్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా మాగుంట శరత్ కుమార్ రెడ్డి,తిక్కవరపు సనత్ కుమార్ రెడ్డి లు పాల్గొని.. పివిఎం ఈ- టచ్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూం అధినేతలు మహేష్ రెడ్డి, పెంచల రెడ్డి,వెంకటేష్ లు.. బంధుమిత్రులతో కలిసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. అట్టహాసంగా పివిఎం ఈ- టెచ్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా పివిఎం ఈ- టెచ్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూం అధినేతలు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరలకే పివిఎం ఈ- టెచ్ ఎలక్ట్రానిక్ బైక్స్ అందిస్తున్నామన్నారు.పెట్రోల్ బైకులు నడపే ప్రతి వాహనదారుడుకి డబ్బులు ఎక్కువ ఖర్చవుతుందని.. బైక్ వాహనదారుడుకి డబ్బులు ఆదా అవ్వాలంటే ఈ ఎలక్ట్రానిక్ బైక్ వాడడం వల్ల పొల్యూషన్ తో పాటు డబ్బులు కూడా ఆదా అవుతుందన్నారు.ఈ ఎలక్ట్రానిక్ బైక్ షోరూంలో కాల్ ఆన్,మార్ఫ్, ఎన్.కె మోటార్స్,నింజా ప్లస్, ఇలాసిల్ 2.5 మోడల్స్ ఈ బైక్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఈ షోరూంలో అనుభవస్తులైన మెకానికులు అందుబాటులో ఉన్నారని.. అన్ని కంపెనీల ఈ ఎలక్ట్రానిక్ బైక్స్ సర్వీస్ తో పాటు స్పేర్ పార్ట్స్ కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.పివిఎం ఈ- టచ్ షోరూం సందర్భంగా ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని.. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సృజన చేసుకోవాలన్నారు.ఎలక్ట్రానిక్ బైక్స్ కొనుగోలు చేసే వాహనదారులందరూ పివిఎం ఈ- టెచ్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూంను సందర్శించి ఆదరించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 6301133101,8125269575 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు,బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## అమితాషా వాఖ్యలు వెనక్కి

# తీసుకోవాలి : సమతా సైనిక్ దళ్

- కేంద్ర హెూం మంత్రి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన సమతా సైనికులు

**ఏమ్మిగనురు, డిసెంబరు 22 (నవభూమి న్యూస్):** సమతా సైనిక్ దళ్ జిల్లా డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమితాషా వ్యాఖ్యలు పై భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా సమతా సైనిక్ దళ్ కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం కి పూలమాల వేసి నివాళి అర్పించి సోమప్ప సర్కిల్ దిగ్బందం చేశారు. నిరసనలు చేస్తూ అమితాషా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికారప్రతినిధి రంగయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానకర వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తల్లి గర్భం నుండి బయట వచ్చిన తక్షణమే స్వేచ్ఛ హక్కు ను ఇచ్చిందే బాబాసాహెబ్ అని మిమ్మల్ని రాజకీయ ప్రవేశం కొరకు ఓటు హక్కు ను ప్రసాదించింది అంబేద్కర్ అని తెలిపారు. నిన్ను పార్లమెంట్ లో కూర్చోబెట్టిందే బాబాసాహెబ్ అని అవమానకర మాటలు మాట్లాడిన నిన్ను అంబేద్కర్ వాదులనుండి కాపాడుతుంది భారత రాజ్యాంగం అంటే బాబాసాహెబ్ అని తెలిపారు. ఎన్నిసార్లు భారత రాజ్యాంగం మీద ఎందుకు ప్రమాణం చేసారో తెలుసుకో అని ఏద్దేవా చేశారు. దేవుడు పేరుకి బదులు బాబాసాహెబ్ అని పలికితే మీరు ప్రధాన అయ్యేవారని తెలిపారు. ఇక మీదట బాబాసాహెబ్ జోలికి వస్తే ఎవరిని వదలం అని హెచ్చరించారు. కార్యక్రమం లో భారీ ఎత్తున సమతా సైనికులు పాల్గొన్నారు.





## ధన్వంతరి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం డిసెంబర్ 22 నవభూమి** అనంతపురం నగరంలోని రాంనగర్ లో నూతనంగా నిర్మించిన "ధన్వంతరి హాస్పిటల్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగా ఉంది.హాస్పిటల్ యాజమాన్యం అంకితభావంతో ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించడానికి ఈ హాస్పిటల్‌ను స్థాపించడం ప్రశంసనీయం.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, కూటమి నాయకులు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ఆరోగ్యం మన అందరి ప్రాథమిక హక్కు, ఈ హాస్పిటల్ ద్వారా అనంతపురం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని నమ్మకం ఉంది. ఈ శుభ సందర్భంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

## రైతు సమస్యలు పరిష్కార దిశలోనే రెవెన్యూ సదస్సు



**పెద్దపంజాణి నవభూమి డిసెంబర్ 20** మండలంలోని తుర్ల పల్లె పంచాయితీ సచివాలయ ఆవరణలో గురువారం డిటి రమేష్ బాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని భూ సమస్యలపై అధికారులకు అర్జీలు అందజేశారు దరఖాస్తులు పరిష్కార దిశలోని రెవెన్యూ సదస్సు భూ సమస్యలపై పరిష్కార మార్గాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వేర్ సిరాజ్ నాయక్ వీఆర్వో సుబ్రహ్మణ్యం ఆచారి దేవాదాయ శాఖ అధికారులు వీర కుమార్ ఎస్ వి జగదీష్ వీఆర్వోలు ఉమా శంకర్ రాజన్న శంకర కవిత గీత మరియు రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసేన నాయకులు సూర్య మోహన్ పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి జనసేన సీనియర్ నాయకులు చిక్కం సూర్యమోహన్, పల్లం రాజు తండ్రి అయిన సీనియర్ ఉపాధ్యాయుడు బాబ్జి మాస్టర్ ఇటీవల మృతి చెందారు వారి కుటుంబానికి ఆదివారం అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే ఆనందరావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుఅరిగేలానానాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం వెంకటకృష్ణ, రవణం మధు, చిక్కం సుబ్బారావు, పోలిశెట్టి శివ, గాలి దేవర సురేష్, కోడి పట్టాభి శివ, చిక్కం జగదీష్, తదితరుల పాల్గొన్నారు




### ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయండి..

# ఆరోగ్యంగా జీవించండి

- వాకింగ్ చేయండి.. రోగాలను తరిమికొట్టాలంటే కేవలం వాకింగ్‌తోనే సాధ్యం
- వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్ రెడ్డి
- ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 203







**నెల్లూరు,డిసెంబర్ 22, (నవభూమి)::** నెల్లూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని జిపిఆర్ కళ్యాణ మండపంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 203 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు మురళీమోహన్ రావు, వెంకటేశ్వర రెడ్డి,కృష్ణ కుమార్,సీతారామారావు,నేతాజీ సుబ్బారెడ్డి,బలరామయ్య పాల్గొని.. వాకర్స్ లకు పలు సూచనలు సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వాకింగ్ చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని.. కాబట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాకింగ్ చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. అంతే కాకుండా వాకింగ్ చేయడం వల్ల రోగాలు దరి చేరవని.. రోగాలను తరిమికొట్టాలంటే కేవలం వాకింగ్ తోనే సాధ్యమన్నారు.ప్రతిరోజు ప్రతి ఒక్కరు వాకింగ్ చేసి.. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు.వాకర్స్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించి.. మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు,ఒంగోలు,గుంటూరు జిల్లాల పలు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయటం వలన

# నేరాలు నియంత్రించవచ్చు

- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి
- సౌత్ కోస్టల్ రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి

**బాపట్ల – నవభూమి :** కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చని సౌత్ కోస్టల్ రేంజ్ డీఐజీ సర్వశ్రేష్ట త్రిపాటి తెలిపారు.ఆదివారం జిల్లాలోని చీరాల 1 టౌన్,కారంచేడు పోలీస్ స్టేషన్‌లను ఐజి ఆకస్మిక తనిఖీ చేసి స్థానిక శాంతిభద్రతల పరిస్థితులు, ట్రాఫిక్ సమస్యల గురించి,ఎక్కువగా చోటుచేసుకునే నేరాల గురించి స్థానిక అధికారులు అడిగి తెలుసుకున్నారు.నేరం నియంత్రణలో పోలీస్ అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సౌత్ కోస్టల్ రేంజ్ ఐజి మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా బాపట్ల జిల్లాలోని చీరాల 1 టౌన్,కారంచేడు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయటం జరిగిందన్నారు.ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి,శాంతి భద్రత పరిరక్షణ,పెండిరగ్ కేసులు త్వరిత గతిన చేధించడం గురించి,ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయు విధానం గురించి పోలీస్ అధికారులతో చర్చించి అనేక సూచనలు చేయడం జరిగిందన్నారు.ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ అరెస్టుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.వాట్సప్ ద్వారా కాల్స్ చేసి కస్టమ్స్,సిఐడి,విజిలెన్స్ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులమని బెదిరింపులు వచ్చినప్పుడు మనోధ్యైర్యం కోల్పోకుండా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఒకవేళ ఏద్కెనా సైబర్ మోసం వలన డబ్బులు కోల్పోతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు.పోలీస్ అధికారులు సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చ్కెతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ మాట్లాడుతూ నేర నియంత్రణ కొరకు కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయటం వలన మెరుగైన సేవలను ప్రజలకు అందించవచ్చునని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఆదివారం సౌత్ కోస్టల్ రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్,రామాపురం బీచ్ ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు.త్వరలోనే చీరాల పట్టణ,రూరల్, సముద్ర తీర ప్రాంతాలలో విస్తృతంగా సీసీ కెమెరాలను,మైకులను ఏర్పాటు చేసి వాటన్నిటినీ కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.తద్వారా అనుమానాస్పద పరిస్థితులు ఉంటే మైక్ ద్వారా స్థానిక విధుల్లో ఉన్న సిబ్బందిని (లేక) ప్రజలను అప్రమత్త చేయడానికి అవకాశం ఉంటుందని ఈ విషయం గురించి ఐజి చర్చించినట్లు త్వరలోనే దీని కార్యాచరణకు ముందడుగులు వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి మోయిన్,స్థానిక సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.





## హలో డియర్ ... హ్యాపీ న్యూ ఇయర్ వెరీ నియర్

### గతం క్లియర్..భవిష్యత్ నియర్

### నూతన సంవత్సరం క్యాలెండర్ విడుదల







**ఆదోని,డిసెంబరు22(నవభూమి ప్రతినిధి):** రాబోయే 2025 సంవత్సరానికి సంబంధించి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సీఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలో రెవ. పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్ ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పాస్టరేట్ కమిటీ ట్రెజరర్ ఎస్.టీ.విల్సన్‌బాబు, సభ్యులు అమృతరాజ్, మిలట్రీ ఆసాపు, గ్యారా విజయ దేవిడ్ రాజ్, మేరి సునీల,శోభావెస్లీ, అఖిల్, నిఖిల్, హాజరయి సంఘ సభ్యుల మధ్య క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ క్యాలెండర్ ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో ప్రతి నెలకుసంబంధించి చారిత్రక సంఘటనలు, పండుగలు, స్థానిక సంప్రదాయాలను పొందుపరిచారు. చర్చి సెక్రటరీ మేసా దేవిడ్ ఈ క్యాలెండర్ రూపకల్పనలో భాగస్వాములయ్యారు. క్యాలెండర్‌ను విడుదల చేసిన అనంతరం చర్చి ఫాదర్ రెవ.పిడుగు ఇజ్రాయేల్‌భరత్ హెరాల్డ్ మాట్లాడుతూ సంస్కృతిని సమర్ధంగా ప్రతిబింబించే విధంగా ఈ క్యాలెండర్ రూపొందించబడిరదన్నారు. ఇది ప్రతి ఇంట్లో ఒక మంచి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ క్యాలెండర్ విడుదల వేడుక ప్రశంసలతో నిండిరది. విమెన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ నిర్మలమ్మ కూడా క్యాలెండర్ విడుదల వేడుకలో పాల్గన్నారు. కాగా ఈ కార్యక్రామనికి ముందు క్రిస్మస్ పండుగ వాతావరణంలో పాస్టరేట్ కమిటీ సభ్యులు అమృతరాజ్, ఆలీస్ అమృతరాజ్, దేవకృప అజరయ్యతో పాటు కుటుంబ సభ్యులు బీద విధవరాండ్రకు వస్త్రదానం చేశారు. చర్చి ఫాదర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## యువజన విభాగాన్ని బలోపేతం చేయండి

### సాకే చంద్రకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత సూచన

**అనంతపురము,డిసెంబర్ 22 నవభూమి** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడంతో ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున యువతతో అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో సాకే చంద్రశేఖర్ కలిశారు. పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువకులకు సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అంతకుముందు అనంత వెంకట రామిరెడ్డి స్వగృహం వద్ద యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరం చేసుకున్నారు.



## మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

### మార్కెట్ లో సౌకర్యాలు, సుంకం వసూళ్ల గురించి ఆరా

### మార్కెట్లో నిర్దేశించిన మేరకే సుంకం వసూళ్లు చేయాలని సూచన

### మార్కెట్లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్న ఎమ్మెల్యే



**అనంతపురం డిసెంబర్ 22 నవభూమి** అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డును అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం పశువుల సంత నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మార్కెట్ యార్డుకు వెళ్లారు. అక్కడ వ్యాపారులు, రైతులతో మాట్లాడారు. మార్కెట్ లో సుంకం వసూళ్లు, అలాగే ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మొత్తం ప్రకారం సుంకం వసూళ్లు చేస్తున్నారా లేదా అన్న అంశాల గురించి స్వయంగా తెలుసుకున్నారు. రికార్డులను కూడా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడగా.. వారు గతంలో భోజన సౌకర్యం ఉండేదని చెప్పారు. ఇప్పుడు కూడా అలాంటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి రైతులు, వ్యాపారులు వస్తుంటారని.. వారిని ఇబ్బంది పెట్టవదన్నారు. మార్కెట్లో నిర్దేశించిన మేరకు మాత్రమే సుంకం వసూళ్లు ఉండాలని ఎక్కడా అధికంగా వసూళ్లు చేయవద్దని సూచించారు. మార్కెట్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, రాయలసీమ బలిజ సంఘ జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన బస్సు ప్రమాదం

### అధ్వానంగా మారిన రోడ్డు

### 45 మంది ప్రయాణికులు క్షేమం

**హొళగుంద. డిసెంబర్ 21(నవభూమి** ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు పంట పొలాలలోకి ఒరిగిన ఘటన హొళగుంద గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఆదోని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదోని నుంచి ఎల్లార్తికి బయల్దేరింది. హొళగుంద గ్రామ శివార్లలో రోడ్డు గుంతలమయంగా మారడం వల్ల గుంతల్లో ఎగిరి స్టీరింగ్ అందుబాటులో లేక పొలాల్లోకి దూసుకెళ్తుండగా డ్రైవర్ చాగచక్యంతో బస్సును ఆపేశాడు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 45 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు. పెదనంతరం స్థానికులందరూ కలిసి బస్సులు వెనక్కి లాగి తిరుగు ప్రయాణం సాగించారు. ఈ రోడ్డు అద్వానంగా ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రయాణికులు కోరారు.



## విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా సీనియర్ జూనియర్ తేడా లేకుండా చక్కగా ఫ్రెండ్స్‌గా ఉండాలి












**దెందులూరు డిసెంబర్ 22 నవభూమి** విద్యార్థులు క్రమశిక్షణతో తాము ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు పట్టుదలతో నిత్యం చదువుతూ జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా ర్యాగింగ్ భూతం జోలికి వెళ్లకుండా అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ చదువులో పోటీ పడుతూ ముందుకు వెళ్లాలని గోపన్నపాలెం శివారు వేగవరం హేలాపురి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం లావణ్య అన్నారు. వేగవరంలోని యాలా పూరి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కాలేజీలోకి బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డేను హేలాపురి ఇంజనీరింగ్ కళాశాల ఏవో కరుణానిధి కళాశాల ప్రిన్సిపాల్ ఎం లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవడంలో మాత్రమే పోటీ పడాలని ర్యాగింగ్ జోలికి వెళ్లడం వల్ల తమ జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిటెక్ రెండవ మొదటి సంవత్సరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు

# ఘనంగా ప్రారంభమైన కుచ్చర్లపాటి కృష్ణంరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్



**కుక్కునూరు(నవభూమి)డిసెంబర్ 22 :–** ఆదివారం కివ్వాక ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల క్రికెట్ క్రీడా మైదానంలో దివంగత తెలుగుదేశం పార్టీ నేత కుచ్చర్లపాటి కృష్ణంరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం అయింది. ఈ సందర్భంగా కుక్కునూరు ఎస్సై రామకృష్ణ టోర్నీని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.యువతను ఉద్దేశించి కొన్ని ముఖ్య సూచనలు సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,కోడి పందేలు,పేకాట మొదలైన ఇతర జూదాలకు బానిస కాకూడదని సూచించారు. క్రికెట్ క్రీడల ద్వారా స్నేహభావా ధృక్పథం ఏర్పడుతుందని,శారీరకంగా ధృఢంగా ఉంటారని,క్రీడాకారులను ఉద్దేశించి చెప్పారు.ఇటువంటి క్రీడా కార్యక్రమాలు అవకాశం ఉన్నప్పుడల్లా తరచూ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు ముప్పాల సాంబశివరావు,కరి వెంకటరామరావు,ఏలూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు కుచ్చర్లపాటి అప్పలరాజు,ముప్పాల సత్యనారాయణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు,ఐటిడిపి మండల కన్వీనర్ కుక్కునూరు మురళిమోహన్,టిడిపి సీనియర్ నాయకులు తాళ్ళూరి సురేష్, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు వనమా భాగ్యలక్ష్మి,తెలుగు యువత మండల అధ్యక్షులు అంగిరేకుల బాలాజీ, కృష్ణార్జునరావు,టోర్నమెంట్ కమిటీ సభ్యులు మన్నెం సాయి,షమీర్ పలువురు పాల్గొన్నారు.







# శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు







**హొళగుంద. డిసెంబర్ 22(నవభూమి)** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు ఆదివారం శబరిమలైకు బయలు దేరారు. 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక పోతలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదోని నాగనాథ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ ఇరుముడికార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# చట్టుమాల బాలకృష్ణ ఆధ్వర్యంలోఅబ్బాయి చౌదరి జన్మదిన వేడుకలు

**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** దెందులూరు నియోజకవర్గంలో విద్యా వైద్యం మౌలిక వసతుల కల్పన అభివృద్ధి చేసిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. దెందులూరు మండలం కొత్తగూడెం శివారు కొమరేపల్లి గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకుడు వైసీపీ కార్యకర్త చట్టుమాల బాలకృష్ణ ఆధ్వర్యంలో అబ్బాయి చౌదరి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అబ్బాయి చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు






# ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఘనంగా దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి జన్మదిన వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 22 నవభూమి** దెందులూరు మాజీ శాసనసభ్యులు శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి పుట్టినరోజు సందర్భంగా ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ నాని బాబు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత. డివిఆర్కె చౌదరి. అక్కినేని రాజశేఖర్. తేరా ఆనంద్. పర్వతనేని నరేంద్ర తో పాటు దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం. తోపాటు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత. జిల్లా వైస్ చైర్మన్ విజయ్ బబు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అబ్బయ్య చౌదరి జన్మదిన సందర్భంగా భారీకే కట్ చేసి అబ్బయ్య చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# విద్యార్థులకు ప్రతిభ పోటీ పరీక్షలో విజేతులైన విద్యార్థులు

**రావినూతల, డిసెంబర్ 22 (నవభూమి)** కొరిసపాడు మండలం రావినూతల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీ యలగాల సుబ్బారావు స్మారక ప్రతిభ పోటీ పరీక్షలను ఆదివారం నిర్వహించారు. అద్దంకి, కొరిసపాడు, జై పంగులూరు, బల్లికురవ, ఇంకొల్లు మండలాల్లోని 33 పాఠశాల నుంచి 10వ తరగతి చదివే 400 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పోటీ పరీక్షలకు డాక్టర్ యలగాల గోపీచంద్, పునాటి హరిబాబు, కేమా శ్రీనివాసరావు పరీక్షల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఓ సి బి సి ఎస్ సి క్యాటగిరీ నుంచి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ 15000, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి 10000, తృతీయ స్థానంలో నిలిచిన వారికి 5000 బహుమతులుగా అందించనున్నారు.విజేతులైన విద్యార్థులు కేటగిరి ల వారీగా,ఓసి విభాగంలో కే నాగసాయి చరణ్ తేజ్ ప్రథమ స్థానం, ఎం వి ఎస్ శ్రీ హర్షిని ద్వితీయ స్థానం, శ్రీరామ సాయి సూర్య తేజ తృతీయ స్థానంలో నిలిచారు.బీసీ విభాగంలో అభిరామ్ ప్రథమ స్థానం, హారిక ద్వితీయ స్థానం, ఎస్ కే సమీరా తృతీయ స్థానంలో నిలిచారు.ఎస్సీ విభాగంలో వి.మౌనిక ప్రథమ స్థానం, వి కల్పన ద్వితీయ స్థానం, కే రూపేష్ కు తృతీయ స్థానం లో నిలిచారు.







# మాజీ సైనిక సంక్షేమం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**బాపట్ల – నవభూమి :** మాజీ సైనిక సంక్షేమం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సైనికులు సర్వ మతాలను గౌరవించుకునే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం విజయలక్ష్మిపురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నేతృత్వంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ సభ్యురాలు ఆడే రాఘవాదేవి ప్రార్ధనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ సైనికులు నలాది దాసు క్రిస్మస్ సందేశాన్ని అందించి క్రీస్మస్ గీతాలను ఆలపించారు. మాజీ సైనికులు స్టేట్ బ్యాంక్ ఉద్యోగి శ్రీనివాసరావు హిందూ ధర్మాన్ని పాటిస్తూన్నప్పటికి క్రీస్తు సందేశాన్ని తెలియజేయటం అభినందనీయం అన్నారు. ఈ లోకంలోని సమస్థ మానవాళి యొక్క పాపాలను కడగటానికి ప్రభువైన క్రీస్తు తన రక్తాన్ని చిందించటం చాలా గొప్ప విషయం అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు సూచించిన శాంతి మార్గంలో నడుచుకుంటూ ప్రపంచ శాంతిని ఆకాంక్షించాలి అని తాండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషరెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, కోశాధికారి పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు నలాడి దాసు, మహిళా సభ్యురాలు ఆడే రాఘవా దేవి, అబ్దుల్ రజాక్, కే ఆంజనేయులు, డి వెంకటేశ్వర్లు, రాయిపూడి శ్రీనివాసరావు, పూడ నాగరాజు, మునిపల్లె శ్రీనివాసరావు, కొలసాని వేణు, కోకి ధర్మా రెడ్డి, ఆడే కిషోర్, రాంప్రసాద్ రెడ్డి, శ్రీనివాసరావు, తేజ మాజీ సైనికులు పాల్గొన్నారు.

# వాడవాడల సిపిఐ శత జయింతి ఉత్సవాలు నిర్వహిద్దాం

### 26న ప్రతి గ్రామంలో సిపిఐ జెండా ఎగరవేద్దాం

### 30వ తేదీన చీరాలలో శత జయంతి ఉత్సవాల భారీ బహిరంగ సభ

### మీడియాతో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ




**బాపట్ల–నవభూమి** కార్మిక కర్షక శ్రామిక వర్గాల పక్షాన నిరంతరం పోరాటాలు ఉద్యమాలు చేస్తూ హక్కుల సాధన లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను జిల్లాలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఆదివారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ సిపిఐ పార్టీ 99 ఏళ్లగా కార్మిక కర్షక శ్రామికుల గొంతుకగా సమాజంలో శ్రమ దోపిడీ గురవుతున్న కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించిన ఘన చరిత్ర సిపిఐకే సొంతమన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ శతజయంతి ఉత్సవాలను బాపట్ల జిల్లాలో ఈనెల 26 నుంచి ఘనంగా నిర్వహించేందుకు సిపిఐ జిల్లా నియోజకవర్గ, మండల, గ్రామ శాఖలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 26వ తేదీన అద్దంకి నియోజకవర్గంలో ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పాల్గొన్నట్లు తెలిపారు. 27వ తేదీన బాపట్ల నియోజకవర్గంలో, 28వ తేదీన రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో శత జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. 30వ తేదీన చీరాల నియోజకవర్గంలో శతజయించి ఉత్సవాల ముగింపు సందర్భంగా చీరాల పట్టణంలో భారీ ప్రదర్శన భారీ బహిరంగ సభ జరుగుతుందని సింగరకొండ తెలిపారు. భారీ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు. ముగింపు సభను విజయవంతం చేయటానికి జిల్లాలోని కార్యవర్గం అంత ఉత్సాహంగా పాల్గొనాలని సింగరకొండ కోరారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను మంత్రి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం (నవభూమి విలేకరి):** రావులపాలెం సి ఆర్ సి ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను కార్మిక,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.పోటీలో పాల్గొనే క్రీడాకారుల పరిచయం కార్యక్రమం అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే సత్యానందరావు లను సి ఆర్ సి సభ్యులు దుశ్శాలువాలు,పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డీ సుబ్రహ్మణ్యం, ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి



**బాపట్ల – నవభూమి :** క్రిస్మస్ పండుగకు బట్టలు కొనడానికి చీరాల వచ్చి ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చీరాల పట్టణంలో చోటు చేసుకుంది.స్థానికుల కథనం మేరకు బాపట్లకు చెందిన ప్రేమ్ కుమార్ దివ్య దంపతులకు ఇద్దరు కుమారులు క్రిస్మస్ సందర్భంగా చీరాల పట్టణంలో బట్టలు కోనుగోలు చేసేందుకు వచ్చి తిరుగు ప్రయాణంలో బాపట్ల వెళుతుండగా చీరాల ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై బస్సు గుద్ది బాలుడు రాహుల్(9) అక్కడికక్కడే మరణించాడు.ప్రేమ్ కుమార్ దివ్యలకు తీవ్ర గాయాలయ్యాయి.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి డ్రైవర్‌తో సహా సహా బస్సును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# మోదమ్మకు 15 వేల రూపాయలు విరాళం

**మాడుగుల డిసెంబర్ 22 నవ భూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన వ్యక్తులు 15 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.గ్రామానికి చెందిన రేణం శేషగిరి , లక్ష్మి దంపతులు వారి కుమారుడు మోక్షిత్ , వారి కుమార్తె పవిత్ర పేరుతో అమ్మవారికి 15 వేల రూపాయలను విరాళంగా ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు కి అందజేశారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , జల్లి హరి ప్రసాద్ , సింగంపల్లి సతీష్ , శీరా అప్పల నాయుడు , గెంజీ జగదీష్ , పోతిన జగదీష్ , కలిమి గోపాల్ , చింతా వెంకట నారాయణ మూర్తి , పడాల అప్పల నరసయ్య , పడాల చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు న్యాయం చేయాలి



**అమలాపురం (నవభూమి)** అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ కుమార్ ను ఆదివారం దళిత ఐక్యవేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు ఈ సందర్భంగా అన్యాయానికి గురవుతున్న దళితులు పేదలకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సీఐ ప్రశాంత్ కుమార్ ను కోరారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబిలోక్ కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు బీఎస్పీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పాలమూరి మోహన్ బాబు పెయ్యల శ్రీనివాసరావు కుంచె చంటి గెద్దాడ బుద్ధరాజు ముత్తాబత్తుల శ్రీనివాసరావు ఉబ్బన శ్రీను మెండు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జోస్న ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి:ఆనంద్ కుమార్

### విశాఖ డెయిరీ నీ ఎవరు ఏమి చేయలేరు

**మాడుగుల డిసెంబర్ 22 నవ భూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోద కొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద తులసి కళ్యాణ మండపం లో పాల రైతుల తో విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో పాడి రైతులకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి , డెయిరీ చైర్మన్ ఆనంద్ కుమార్ చేతులు మీదుగా బోనస్ చెక్కులు పంపిణీ చేశారు. విశాఖ డెయిరీ తమ పరిధిలో ఉన్న 2 లక్షల 10 వేల మంది పాడి రైతులకు 59 కోట్ల 17 లక్షల ఒక వెయ్యి 117 రూపాయల ను బోనస్ గా చెక్కు రూపం లో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ విశాఖ డెయిరీ ద్వారా నియోజక వర్గం అభివృద్ధికి తగు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.మాడుగుల నియోజక వర్గం అన్ని విధాలుగా వెనకబడి ఉంది అని,పారిశ్రామికంగా , విద్య పరంగా , అభివృద్ధి లో వెనకబడి ఉందని అన్నారు. అలాగే రహదారి , రవాణ సౌకర్యం లో అభివృద్ధి సాధించాల్సి ఉందని , డెయిరీ ద్వారా తగు సహకారం అందించాలని కోరారు.అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రెండు లక్షల పాడి రైతుల లో కండివరం గ్రామానికి చెందిన మోసూరి జోష్ణ కు 59 వేల రూపాయల బోనస్ ను చెక్కు రూపంలో ఆనంద్ కుమార్ మరియు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతులు మీదుగా అందించారు.ప్రతి ఒక్కరు జోస్న ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు .ఈమెకు 59 వేల రూపాయలు బోనస్ రూపం లో అందుకోవడాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరు ప్రతి రోజూ ఎక్కువ పాలను అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.అలాగే విశాఖ డెయిరీ గత 30 సంవత్సరాల గా రైతుల కోసమే కృషి చేస్తుందని అన్నారు.విశాఖ డెయిరీ నీ ఎవరు ఏమి చేయలేరని చెప్పారు. కొందరు వ్యక్తులు ఏమి తెలుసనీ డెయిరీ గురించి మాట్లాడుతున్నారని , అసలు డెయిరీ గురించి వారికి ఏమి తెలుసనీ ప్రశ్నించారు. మార్కెట్లో ఎన్నో సంస్థలు వస్తున్నప్పటికీ వాటిని తట్టుకొని నిలబడిన ఏకైక సంస్థ విశాఖ డెయిరీ అని తెలిపారు.ఈ కార్యక్రమం లో విశాఖ డెయిరీ డైరెక్టర్లు పాడి రైతులు పాల్గొన్నారు.







